## కాళికకు కళాభివందనం

కోరికలు ఈడేర్చిన దైవానికి మొక్కులు చెల్లించుకోవడం సర్వ సాధారణమే! ఈ క్రమంలో ఓచోట నిలువుదోపిడీ ఇచ్చుకుంటారు. ఇంకోచోట పొర్లుదండాలు పెడతారు. తమిళ నాడులోని కులశేఖరపట్టణంలో కొలువుదీరిన ముతరమ్మన్ దేవికి భక్తులు కళాభివందనాలు సమర్పించుకుంటారు. ఇక్కడ జరిగే దసరా జాతరకు లక్షలాది మంది తరలివస్తారు. వేలాది మంది భక్తులు కాళికలా అలంకరించుకొని తాండవమాడి మొక్కు చెల్లించుకుంటారు. చండికలై చిందులు తొక్కుతారు. అమ్మతో తలపడిన అసురుల వేషాలు వేసి మీసాలు దువ్వుతారు. దసరా సందర్భంగా ముతరమ్మన్ కోవెలలో ఆనాదిగా వస్తున్న మొక్కులు చెల్లించే ఈ ఆచారం వింతగా ఉంటుంది.

